

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట






మంగళవారం, ఏప్రిల్ 21, 2026 పేజీలు:8


## క్లాక్‌టవర్ వద్ద ట్రాఫిక్
# కుప్పకూలింది

-పోలీసులకు కనువిప్పు కలిగించే సంఘటన!
-క్లాక్ టవర్ సెంటర్‌లో ముడు భారీ వాహనాల హడావిడి
-50 నిమిషాలపాటు ప్రజల నరకయాతన




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అత్యంత రద్దీ ప్రదేశమైన క్లాక్‌టవర్ కూడలి వద్ద నేడు భారీ కంటైనర్ వాహనం ప్రవేశించడంతో ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గంటల తరబడి వాహనాలు కదలకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర పనులపై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో పగటి పూట, ముఖ్యంగా సాయంత్రం సమయంలో భారీ వాహనాల ప్రవేశంపై నిషేధం ఉన్నప్పటికీ, ఆ నియమాలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత భారీ వాహనం పట్టణ హృదయంలోకి ఎలా ప్రవేశించింది.? పోలీస్ శాఖ నిఘా ఎక్కడ విఫలమవుతోంది.? గ

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు
# జారీ చేస్తాం

- మొదటి విడత దరఖాస్తులకు ఈనెల 23 చివరి తేదీ
- మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



## ధాన్యం దిగుమతిలో జాప్యం చేస్తే
# కఠిన చర్యలు

- రైతులకు ఇబ్బంది లేకుండా వరి సేకరణ జరగాలి : కలెక్టర్ ఖుష్బూ



## వన మహోత్సవానికి మొక్కలను
# సిద్ధంగా ఉంచాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మొక్కల పెంపకం లక్ష్యాలపై జిల్లా స్థాయి పర్యవేక్షణ సమన్వయ కమిటీ సమావేశం, అలాగే చిత్తడి నేలలు డీప్డ్ ఫారెస్టల పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు 12 లక్షల 71 వేల మొక్కలు నాటడం లక్ష్యం గా ఉందని, శాఖల వారీగా ఎవరెవరికి

## ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు
# సేవలు ప్రారంభం

- బాధితులకు మరింత సౌకర్యం
- జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో) బాధితులకు సౌకర్యంగా ఉండేలా "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" సేవలను తెలంగాణ పోలీస్ శాఖ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. ఈ సేవ ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు మరియు పోలీస్ స్టేషన్‌కు



### ధాన్యం దిగుమతిలో జాప్యం చేస్తే

# కఠిన చర్యలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు చేరిన ధాన్యాన్ని మిల్లర్లు జాప్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియతో కలిసి యాసంగి 2025-26 సీజన్ వరి ధాన్యం సేకరణపై రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, డీసీఓ, డీఆర్‌డీఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు మరియు అధికారుల సూచనల మేరకు యాసంగి ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేకరించాలని సూచించారు. ధాన్యం సేకరణలో అలక్ష్యం వహించినా, కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగినా విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పిపిసి సెంటర్ల నుంచి అధికారిక కాంట్రాక్టర్ వాహనాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని మాత్రమే మిల్లుల్లో దిగుమతి చేసుకోవాలని స్పష్టం చేశారు. ట్రాక్టర్లు లేదా ఇతర వాహనాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని, రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేయరాదని తెలిపారు. మిల్లుకు చేరిన ధాన్యాన్ని ట్యాగింగ్ ఆర్డర్ ప్రకారమే వెంటనే అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

మిల్లుల్లో ధాన్యాన్ని సీజన్ వారీగా వేర్వేరుగా నిల్వ ఉంచాలని, మిల్లు బయట నిల్వ చేస్తే అకాల వర్షాలకు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు హమాలీలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

రైతులు తమ వడ్లను శుభ్రపరచి పిపిసి కేంద్రాలకు తీసుకురావడానికి వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు. ఏఈఓలు రైతులకు రోజుకు 5 నుంచి 10 టోకెన్లు మాత్రమే దశలవారీగా జారీ చేయాలని, శుభ్రపరిచిన ధాన్యానికి మాత్రమే టోకెన్లు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచనలు చేయాలని ఆదేశించారు. పిపిసి సెంటర్ నిర్వాహకులు కేటాయించిన ప్రదేశంలోనే సేకరణ చేపట్టాలని, ఎటువంటి సబ్ సెంటర్లు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

పిపిసి కేంద్రాల్లోనే తూకం వేయాలని, రైతుల పొలాల వద్ద లేదా కల్లాలలో తూకం నిర్వహించరాదని హెచ్చరించారు. తూర్పారపట్టి శుభ్రం చేసిన వడ్లను మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ నుంచి ఇచ్చిన ట్యాగింగ్ ప్రకారమే మిల్లులకు వడ్లను తరలించాలని అధికారులకు సూచించారు. గన్నీ సంచులను రైతులు కేంద్రాలకు వచ్చిన తర్వాత మాత్రమే అందజేయాలని, పాతవి-కొత్తవి వేరు చేసి రోజువారీ లెక్కలు నిర్వహించాలని చెప్పారు. ఆకస్మిక వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, ధాన్యం శుభ్రపరిచేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున పిపిసి కేంద్రాలకు వచ్చిన రైతులు, హమాలీలు, సిబ్బందికి తాగునీరు, కుర్చీలు, టెంట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, డీఆర్‌డీఓ నర్సింహులు, డీసీఓ కృష్ణ, మార్కెటింగ్ అధికారి బాలమణి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా రైస్ మిల్లర్లు, ప్యాడీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు

# జారీ చేస్తాం

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. సోమవారం నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం శ్రీనివాసులు, నేతాజీ గౌడ్, సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి, కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అక్రిడిటేష కార్డు కొరకు నమోదు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ జారి ప్రక్రియను రంగారెడ్డి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లా కు మార్చేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతంలో నాగర్ కర్నూలు జిల్లాకు గుర్తింపుగా ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బ్రహ్మగిరి, మున్నూరు లను ప్రత్యేకంగా గుర్తించి, మీడియా అక్రిడేషన్ కార్డులపై ప్రత్యేక అక్రిడేషన్ కార్డుల మంజూరు చేసేలా, కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈనెల 25వ తేదీన జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకై మొదటి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులంతా ఈ నెల 23వ తేదీలోగా మీడియా అక్రిడేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని, ఈనెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన విధంగా ఈనెల 30వ లోగా మీడియా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జె కిరణ్ కుమార్, నూతనంగా ఎంపికైన జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం శ్రీనివాసులు, నేతాజీ గౌడ్ పాల్గొన్నారు.

### క్లాక్‌టవర్ వద్ద ట్రాఫిక్

# కుప్పకూలింది

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అత్యంత రద్దీ ప్రదేశమైన క్లాక్‌టవర్ కూడలి వద్ద నేడు భారీ కంటైనర్ వాహనం ప్రవేశించడంతో ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గంటల తరబడి వాహనాలు కదలకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర పనులపై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో పగటి పూట, ముఖ్యంగా సాయంత్రం సమయంలో భారీ వాహనాల ప్రవేశంపై నిషేధం ఉన్నప్పటికీ, ఆ నియమాలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత భారీ వాహనం పట్టణ హృదయంలోకి ఎలా ప్రవేశించింది.? పోలీస్ శాఖ నిఘా ఎక్కడ విఫలమవుతోంది.? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వంటి ప్రధాన కూడలిలో ట్రాఫిక్ నియంత్రణలో యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు సమయానికి స్పందించకపోవడం, ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించిందని వాహనదారులు మండిపడుతున్నారు. "నియమాలు ఉన్నాయే గానీ అమలు లేదు... పోలీసులు ఉన్నారే గానీ కనిపించడం లేదు" అంటూ స్థానికులు వ్యంగ్యంగా విమర్శిస్తున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఇప్పటికైనా పోలీస్ శాఖ మేల్కొని కఠిన చర్యలు తీసుకోవాలని, భారీ వాహనాలపై కట్టడి విధించాలని, ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

"ట్రాఫిక్ జామ్ కాదు... వ్యవస్థ జామ్ అయింది!" అంటూ ఈ ఘటనపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సోషల్ మీడియా స్పందనతో కదిలిన యంత్రాంగం -- క్లాక్‌టవర్ ట్రాఫిక్ క్లియర్!

-తక్షణ చర్యలు చేపట్టిన పోలీసులకు ప్రజల కృతజ్ఞతలు

మహబూబ్‌నగర్ పట్టణంలోని క్లాక్‌టవర్ కూడలిలో ఏర్పడిన భారీ ట్రాఫిక్ జామ్‌పై జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి ట్రాఫిక్‌ను సక్రమంగా క్లియర్ చేయడం పట్ల పట్టణ ప్రజలు సోషల్ మీడియాలో కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సమస్యను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలు లేవనెత్తిన వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపడం విశేషం. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి రహదారిని అడ్డుకున్న భారీ కంటైనర్ వాహనాన్ని తరలించి ట్రాఫిక్‌ను సజావుగా నడిపించారు. ఈ వేగవంతమైన చర్యలతో గంటల తరబడి ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. "ప్రజా సమస్యలపై ఇలాగే వెంటనే స్పందిస్తే మరిన్ని సమస్యలు తీరుతాయి" అంటూ స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపిన పోలీస్ శాఖకు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తూ, ఇదే స్పందన భవిష్యత్తులో కూడా కొనసాగాలని కోరుతున్నారు.

### ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

# సేవలు ప్రారంభం

స్వయంగా రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, అలాగే పోక్సో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, బాల్య వివాహ నిరోధక చట్టాల పరిధిలోని కేసుల్లో బాధితులు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు వారి నివాసానికి లేదా అనుకూల ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తారు. ఫిర్యాదుదారు స్వయంగా రాయలేని పరిస్థితుల్లో పోలీసు అధికారులు బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి చదివి వినిపించి, వారి సమ్మతితో సంతకం తీసుకుంటారు. అనంతరం అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రతిని బాధితునికి అందజేస్తారు. మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ఇంటర్‌ప్రెటర్ లేదా ప్రత్యేక ఉపాధ్యాయుల సహకారంతో వాంగ్మూలం నమోదు చేస్తారు. సంఘటన స్థలాన్ని రక్షించడం, సాక్ష్యాల సేకరణ వంటి చర్యలను కూడా వెంటనే చేపడతారు.

ఈ విధానం ద్వారా ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతం అవుతుందని, బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే అవసరం తగ్గుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

### వన మహోత్సవానికి మొక్కలను

# సిద్ధంగా ఉంచాలి

ఎంత టార్గెట్ ఉందో వాటిని చేరుకోవాలని ఆదేశించారు. వన మహోత్సవంలో నాటేందుకు పొడవాటి మొక్కలు, పూల మొక్కలు, మల్బరీ మొక్కలు, పండ్ల మొక్కలను నిల్వ చేసుకోవాలన్నారు. అన్ని శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు వెట్ ల్యాండ్ డీమ్డ్ ఫారెస్ట్ అంశం పై కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 375 చెరువుల సర్వే చేసి వాటికి సరిహద్దులు నిర్ణయించాలని తెలిపారు. రెవెన్యూ, నీటి పారుదల, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో చెరువుల సరిహద్దులను సూచించాలన్నారు. శిఖం భూములు, పట్టా భూముల వివరాలను నమోదు చేయాలన్నారు. వారం రోజుల్లో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేసుకుందాం అని, అంతలోపు ఎన్ని చెరువులకు సరి హద్దులు చేస్తారో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, అటవీ శాఖ అధికారి సత్య నారాయణ, నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ, అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు

**కొల్లాపూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ చివరస్త దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి జన్మదిన వేడుకలను కేకుతో తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 13వ ముఖ్యమంత్రిగా కొనసాగారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1950 సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన జన్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు రెండుసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశారు, రెండు రాష్ట్రాలు విభజన జరిగిన తర్వాత ఏపీ నవ్యాంధ్ర రాష్ట్రంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.రెండు రాష్ట్రాలలో కలిపి ముఖ్యమంత్రిగా కొనసాగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడికి జన్మదిన వేడుకలు తెలిపిన కొల్లాపూర్ టిడిపి నాయకులు. అనంతరం ఎన్ డి ఏ పక్షాల్లో అధిక స్థానాలు గెలుచుకున్న పార్టీ టిడిపి కావడంతో మరోసారి ఢిల్లీలో చంద్రబాబు ప్రభావం మొదలైంది. ఎన్టీఆర్ ఆయం నుంచి చంద్రబాబుకు వివిధ పార్టీలకు చెందిన జాతీయ నాయకులతో సంబంధాలు ఉండేవి, 1996 లోక్సభ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాని పరిస్థితులలో ఆయన యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటుకు అనుకూలం చూపి దానికి కన్వీనర్ గా ఎన్నికయ్యారు. దేవేగౌడ్. ఐకె. గుజ్రాల్ లను ప్రధాన మంత్రులుగా రాష్ట్రపతిగా ఈ ఎంపిక చేయడంలో ఆయన క్రియాశీలిక పాత్ర నిర్వహించారు. అప్పట్లో యునైటెడ్ ఫ్రంట్ సమావేశాలకు చంద్రబాబు బస్సెస్ ఏపీ భవన్ కేంద్ర స్థానంగా ఉండి 1988లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి టిడిపి మద్దతిచ్చింది. చంద్రబాబు కన్వీనర్ గా ఎన్డీఏ ఏర్పాటు అయింది వాజపేయి ప్రభుత్వం ఏర్పాటులో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు.

ఆ ప్రభుత్వానికి బయటి నుంచే మొదటి ఇచ్చారు రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం ఎంపిక లోను ఆయనదే ముఖ్య పాత్ర ఉన్నది. ఎస్సీ వర్గానికి చెందిన జీఎంసీ బాలయోగిని లోకసభకు స్పీకర్ గా చేశారు అంటే చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు 1998లో అమెరికాలోని ఈలినాయి గవర్నర్ గా అప్పట్లోనే చంద్రబాబును అభినందించారు. మాజీ అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్. బ్రిటన్ ప్రధాని టోనీ బేర్లియర్. సింగపూర్ ప్రధాని మైక్రో స్టాప్ అధినేత బిల్ గేట్స్ వంటి వారు ఆంధ్ర ప్రదేశ్ ను ఆ రోజుల్లో సందర్శించే విధంగా చేసిన మహనీయుడు చంద్రబాబు నాయుడు,

హైదరాబాదులో ఐటీ రంగాన్ని భారతదేశం లోనే నెంబర్ వన్ గా పేరు ప్రతిష్టలు తెచ్చిన నాయకుడు చంద్రబాబు. అనంతరం

ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన,జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు





గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారు.పనిచేసే ముఖ్యమంత్రి అన్న పేరు చాలా త్వరగా వచ్చింది భారీ వర్షాలు తుపానుల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు 24 గంటల్లోపే అక్కడికి చేరుకుని పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు దగ్గరుండి పర్యవేక్షించిన ముఖ్యమంత్రిని ఆయనకు ముందు ఎవరినీ చూడలేదు.1996లో కోనసీమను భారీ తుపాను అతలాకుతలం చేసినప్పుడు ఆయన నవ్యాంధ్ర పగ్గాలు చేపట్టాక హుద్హుద్, తిత్లీ వంటి తుపానులు ఉత్తరాంధ్రలో బీభత్సం సృష్టించినప్పుడు ఆయన వారం పది రోజులపాటు అక్కడే మకాం వేసి పరిస్థితి చక్కదిద్దాకే. ఇది ఒక చంద్రబాబు నాయుడు కు మాత్రమే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో. తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు చందన గౌడ్. సత్యనారాయణ యాదవ్. లక్ష్మణ్ గౌడ్.ఓనమోని కురుమూర్తి. నాని.పాల వెంకటస్వామి.ఎండి హస్నాదిన్. హోటల్ సుధాకర్. కాటమోని రామకృష్ణ గౌడ్. జటప్రోల్ వార్డు సభ్యులు కొల్లి మోహన్ రెడ్డి. తిరుపాలు. ఆకుమౌని చంద్రయ్య యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఒక క్రీడను ఎంచుకోవాలి - ఎస్ఐ వెంకటేష్ గౌడ్

**ధన్వాడ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**

క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఆరోగ్యం మెరుగుపడుతాయని ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు కొండాపూర్ గిరిజన గురుకులంలో సోమవారం సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఒక క్రీడను ఎంచుకుని దానిలో నైపుణ్యం సాధించాలని సూచించారు క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో చురుకుగా ఉంటారని అన్నారు

ఈనెల 29 వరకు నిర్వహించనున్న ఈ శిబిరంలో నెట్బాల్ కరాటేలో శిక్షణ ఇవ్వనున్నారు కొండాపూర్ పెద్దమందడి మన్ననూరు గురుకులాల విద్యార్థులు పాల్గొంటున్నారుగురుకుల ప్రిన్సిపల్ ఎం రాజారాం మాట్లాడుతూ కార్యదర్శి సీతాలక్ష్మి ఆదేశాల మేరకు కరాటే శిక్షణ ప్రారంభించామని తెలిపారు ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారునెట్బాల్ కోచ్ డా రాంమోహన్ గౌడ్ మాట్లాడుతూ గురుకులాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని వారిని ప్రోత్సహించడానికే ఈ




క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరాటే శిక్షకుడు శ్రీనివాస్ విద్యార్థులకు ఆత్మరక్షణలో కరాటే ఉపయోగాన్ని వివరించారు

కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సాంబ్యా నాయక్ క్యాంప్ ఇన్చార్జ్ ఆంజనేయులు పీడీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

మల్దకల్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో బసవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలిపారు. "పనే దైవం"అనే సందేశాన్ని బసవేశ్వరుడు ఇచ్చారని,ఆయన సేవలు మరపురానివని వక్తలు పేర్కొన్నారు.అలాగే"శివుడు ఒక్కడే,అన్ని కులమతాలు ఒక్కటే"అనే సమానత్వ భావనను ప్రచారం చేసిన మహనీయుడు బసవేశ్వరుడేనని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్తో పాటు వీరశైవ లింగాయితులుపరమేశ్వరయ్య,పంపయ్య,రాజశేఖర్,రమేష్,నాగశివుడు,జగదీశ్,చంద్రన్న,నగేష్, విశ్వనాథ్,మునీంద్ర,వీరేష్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.గ్రామస్తులు శివన్న,నర్సింహ,అంజి, ప్రభాకర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):**

కుల,మత,లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు అన్నారు.విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడిఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు,వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు.బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని,సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు ప్రమాదం లో రోగుల ప్రాణాలు

**ధన్వాడ ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి)**

ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యసేవలు అందక రోగుల ప్రాణాలు కోల్పోతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటో ద్వారా అత్యవసరంగా ఆసుపత్రికి చేరుకున్న రోగులను అక్కడి వైద్యులు సిబ్బంది వారి పరిస్థితిని బట్టి వెంటనే చికిత్స అందించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అది జరుగడంలేదని ఆరోపిస్తున్నారు

ప్రస్తుతం ఆసుపత్రిలో డాక్టర్ల కొరతతో పాటు ఎమర్జెన్సీ సౌకర్యాలు సరిపడా లేవని తెలుస్తోంది దీంతో రోగులను నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడం అక్కడ కూడా సరైన సదుపాయాలు లేక మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరుగుతోంది ఈ ప్రక్రియలో ఆలస్యం కారణంగా రోగులు ప్రాణాలు కోల్పోతున్నారని స్థానికులు చెబుతున్నారు

ఇటీవల కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఓ బాలుడు పాము కాటుకు గురై ధన్వాడ ఆసుపత్రికి తీసుకురాగా అక్కడి నుంచి నారాయణపేటకు, తరువాత మహబూబ్నగర్కు తరలించేలోపే ప్రాణాలు కోల్పోయాడు అలాగే శనివారం మణిపూర్ తాండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కూడా ఇదే విధంగా పలు ఆసుపత్రులకు మారుస్తూ ఉండగా మార్గమధ్యలోనే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది

వారం రోజుల్లో కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చికిత్సలో ఆలస్యం వల్ల మృతి చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర కేసులలో నేరుగా మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

గద్వాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు తో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,ఈ వారం వివిధ సమస్యలపై మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణిలో మన జిల్లాకు సంబంధించి మొత్తం 111 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి చదువుల పండుగ 2.0 ఎంపికైన విద్యార్థులు

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**

సోమవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జాజాపూర్‌లో సోమవారం మండల స్థాయి చదువుల పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

చదువుల పండుగ అనేది కేవలం పోటీ కాదు, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికితీసే వేదిక. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో మన మండల పేరు నిలబెట్టాలి. పుస్తకాలతో పాటు ఆటలు, పాటలు, చిత్రలేఖనం, వక్తృత్వం వంటి అంశాల్లో రాణించడమే సంపూర్ణ విద్య. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తే ప్రతి విద్యార్థి విజేతే అని పేర్కొన్నారు. ఈ పోటీలు మూడో తరగతి నుండి ఏడో తరగతి వరకు నిర్వహించడం జరిగింది మండలంలోని వివిధ పాఠశాలల తెలుగు ఆంగ్లము గణితము మరియు క్విజ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి చదువుల పండుగ 2.0 కి ఎంపిక చేశారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి పోటీలో పాల్గొనాలనిఎంపికైన విద్యార్థులకు ఎంఈఓ శ్రీ బాలాజీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్



ప్రధానోపాధ్యాయురాలు భారతి మరియు జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ వివిధప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు అనురాధ భీమేశ్వరి సునీత కృష్ణారెడ్డి రాజేశ్వరి పవన్ అర్చన శ్రీకాంత్ డిఆర్పిలు స్వామి భీమప్ప శ్రీనివాస్ ఎమ్మార్పీలు బాలకృష్ణప్ప వెంకటేష్ చిన్న నరసింహులు రాజేష్ చంద్రకాంత్ మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# కందనపల్లిలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**

నారాయణ పేట నియోజకవర్గం దామరగిద్ద మండలం కందేన్ పల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదినం సందర్భంగా చంద్రబాబు గారి పేరు మీద ప్రత్యేక పూజలు చేయడం జరిగింది తదుపరి కేక్ కట్ చేయడం జరిగింది కార్యకర్తలకు మరియు ప్రజలకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది కార్యకర్తలు మిఠాయిలు పంచారు ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు నియోజకవర్గం రాములు యాదవ్ మాట్లాడుతూ విజినరి నాయకుడు హైటెక్ సిటీ మరియు సైబరాబాద్ నిర్మాణకర్త తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషి వల్ల హైదరాబాద్ నుండి తెలంగాణా రాష్ట్రానికి అదిక ఆదాయం వస్తుంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని కులాలకు సమన్యాయము చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు బీసీలకు ఆదరణ పథకం పెట్టి ఆరోజు బీసీలకు న్యాయం చేశారు ఎస్సీ ఎస్టీలకు ముందడుగు పథకం ద్వారా వారికి పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా మైనార్టీలకు రోష్ని పథకం ద్వారా మైనార్టీలను ఆదుకోవడం జరిగింది చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళా సంఘాలను ఏర్పాటు చేసి ఒక్కొక్కరు నెలకు 30 రూపాయల చొప్పున వారు బ్యాంకులో జమ చేయడం వల్ల ఈరోజు మహిళలు ఎన్నో రకాల వ్యాపారం చేస్తూ వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడ్డారు బడుగు బలహీన వర్గాల కోసం అన్న



ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపిస్తే దానిని తుచ తప్పకుండా ముందు కు నడుపు తు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలవద్ధకు పాలనతీసుకోచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు తెలుగు ప్రజలు ఎక్కడా ఉన్న వారు బాగుండాలని కోరుకునెనాయకుడు చంద్రబాబు తెలంగాణ లో కుడా పార్టీ నని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు నియోజకవర్గం మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు లింగరెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్ప ప్రధాన కార్యదర్శి అశోక్ ఈరన్న గౌడ్ బుగ్గప్ప కనకప్ప నారాయణ శివకుమార్ యాదవ్ ఆంజనేయులు అంజిలప్ప శివ భీమ్సప్ప తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**నారాయణపేట, ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**

దివ్యాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎన్‌పీఆర్‌డీ ఇండియా ( ఎన్ పి ఆర్ డి ఇండియా ) నారాయణపేట జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. జిల్లా అధ్యక్షుడు గజలప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. గణపతి ఆధ్వర్యంలో ఈ వినతిని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమ పథకాల అమలులో తీవ్ర ఆలస్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు కావాల్సిన యూనిట్లు సమయానికి అందడం లేదని పేర్కొన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సబ్సిడీ యూనిట్లను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా, దివ్యాంగులకు అవసరమైన మోటరైజ్డ్ వాహనాల మంజూరులో జాప్యం



జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన అర్హులకు వీలైనంత త్వరగా వాహనాలు అందజేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు టీ. మధుబాబు, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గజలప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. గణపతి, హనుమంతు, మునేష్, వెంకటేష్, రాము, విజయ్, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులను ఆదుకోవాలి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 20:**

సంచార జాతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. సంచార జాతుల ప్రజలు స్థానిక ధృవపత్రాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. వారి వద్ద సొంత స్థలం, వ్యవసాయ భూమి లేకపోవడం వల్ల కనీస జీవన సౌకర్యాలు కూడా లేకుండా కష్టాల్లో జీవిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, స్థానిక ధృవపత్రాలు లేనందున ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

సంచార జాతులకు ఇంటి స్థలాలు, స్థానిక ధృవపత్రాలు అందిస్తే వారు స్థిర నివాసం ఏర్పరుచుకుని ఒకేచోట జీవించే అవకాశం కలుగుతుందని, తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారి పిల్లలకు విద్యాభ్యాసం కొనసాగించే అవకాశం కూడా లభిస్తుందని డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు

# గద్వాల్ ఎల్ఐసీ ఏజెంట్ దరెప్ప మృతి కుటుంబానికి ఆర్థిక సహాయం




**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 20:**

అల్లపాడు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ దరెప్ప సోమవారం తెల్లవారుజామున మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న గద్వాల శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏబీయం శ్రీనివాస్, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి. రంగారావు, లియాఫీ అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి మురళీకృష్ణ, కోశాధికారి దేవేందర్, ఏజెంట్ సి. వెంకటన్న తదితరులు పాల్గొన్నారు. వారు దరెప్ప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యం చెబుతూ పరామర్శించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లియాఫీ డివిజన్ తరపున అందించిన రూ. 25,000 ఆర్థిక సహాయాన్ని దరెప్ప భార్యకు గద్వాల్ లియాఫీ నాయకులు అందజేశారు.

## డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం దోస్త్ ద్వారా నమోదు చేసుకోవాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 20:**

2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని గద్వాల మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య షేక్ కలందర్ బాషా తెలిపారు. దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు: బి.ఏ. తెలుగు, ఇంగ్లీష్ మీడియంబీకాం కంప్యూటర్ సైన్స్‌బీఎస్సీ లైఫ్ సైన్స్‌బీఎస్సీ ఫిజికల్ సైన్స్అదేవిధంగా ఈ సంవత్సరం నుండి ఏఈడిపి లో భాగంగా కొత్త కోర్సులు ప్రారంభమయ్యాయి. బీకాం రిటైల్ ఆపరేషన్‌బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్‌డిగ్రీలో చేరే విద్యార్థులు రిజిస్ట్రేషన్ సమయంలో కళాశాల కోడ్ (3024)ను మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని సూచించారు.

# పేదల ఆశయాలే మా పాలనకు దిక్సూచి

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ -- 108 మందికి లబ్ధి**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): పేద ప్రజల ఆకాంక్షల మేరకే ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 108 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని వివరించారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని గుర్తు చేశారు. అలాగే జూన్ 2 నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ భీమా కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను స్వీకరించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇప్పటికే లక్షలాది మందికి ఇళ్లు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, సుమారు 3.64 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని చెప్పారు. త్వరలో మరో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ ఇన్‌చార్జ్ సిజె బెనహర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు తావులేదు -- కఠిన చర్యలు తప్పవు

**- విద్యార్థుల భవిష్యత్తు రక్షణే లక్ష్యం: డీఎస్పీ వెంకటేశ్వర్లు**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు సోమవారం మహబూబ్‌నగర్‌లోని ఎస్.వి.ఎస్ వైద్య కళాశాలలో యాంటీ-ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వారి విద్యా భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని దెబ్బతీసి, సమాజంలో వారి ప్రతిష్టను తగ్గిస్తాయని తెలిపారు. విద్యార్థులు పరస్పరం గౌరవం, సహకారం, స్నేహభావంతో మెలగాలని సూచిస్తూ, కొత్తగా చేరిన విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కళాశాలల్లో ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం నెలకొల్పడం కోసం ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలన్నారు. ర్యాగింగ్‌కు సంబంధించిన ఘటనలు గమనించిన వెంటనే కాలేజ్ యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాధితులు భయపడకుండా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న యాంటీ-ర్యాగింగ్ చట్టాలు విద్యార్థుల రక్షణ కోసమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ భూపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండెపోటు వ్యాధిగ్రస్తుడి ప్రాణాలు కాపాడిన జిల్లా ఆసుపత్రి వైద్యులు



నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆదివారం అర్ధరాత్రి కోడేరు మండలం కేంద్రంకు చెందిన నరసింహ (45) వ్యక్తికి గుండెపోటు రావడంతో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రాగా రాత్రి ఒంటిగంటకు ప్రభుత్వ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ వైద్యులు డా.బి.సూర్యనారాయణ వైద్య బృందం డాక్టర్.మాచిపెద్ది మౌర్య విధులలో ఉండి రోగిని ప్రత్యేకంగా పలు ఆరోగ్య పరీక్షలతో పరిశీలించి అతనికి గుండెపోటు వచ్చిందని నిర్ధారించి జనరల్ ఫిజీషియన్ విభాగాధిపతి డాక్టర్.సూర్య నారాయణ సూచనల మేరకు వైద్యులు ప్రత్యేకవైద్యం"త్రంబో లైసిస్"అందించి 45వేల రూపాయల విలువగల టెనెక్టి ప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి అత్యవసర రోగి గుండెపోటు నివారణతో ప్రాణాలు కాపాడారు.ప్రభుత్వ వైద్యులు అందించిన సేవలకు కుటుంబ సభ్యులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నత చికిత్స నిమిత్తం ప్రత్యేక అంబులెన్స్ లో కార్డియాలజీ సేవలకు ఉస్మానియా ఆసుపత్రికి పంపించారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ వైద్యులు డా. మాచిపెద్ది మౌర్య,డా.వంశీ,డా.తన్మై తో పాటు నర్సింగ్ అధికారులు స్వాతి,వెంకటమ్మ,హలీమా ఉన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల సంక్షేమం కోసం ఎస్పీ చలువ కళ్లద్దాల పంపిణీ



**గద్వాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)**
:జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదర్శప్రాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండే ఎండలో నిరంతరం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు (సన్ గ్లాసెస్) పంపిణీ చేసి వారికి ఉపశమనం కలిగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ట్రాఫిక్ పోలీసుల సేవలు సమాజానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఎండలో గంటల తరబడి విధులు నిర్వర్తించే సమయంలో కళ్ల రక్షణ ఎంతో అవసరమని,ఈ కళ్లద్దాలు వారి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు విధుల్లో మరింత చురుకుదనాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ప్రస్తుతం ఎండల తీవ్రత దృష్ట్యా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు.తగిన రక్షణ చర్యలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నరేష్, విద్యాసాగర్,ఆర్ఎస్సై బాలచంద్రుడు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయిజ తహసిల్దార్ కార్యాలయంలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు



**అయిజ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయిజ మండల తహసిల్దార్ ఎన్.జ్యోతి,వ్యవసాయాధికారి జనార్ధన్ పాల్గొని బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ,12వ,శతాబ్దంలోనే కుల,వర్ణ,లింగ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు.ఆయన బోధించిన 'కాయకమే కైలాసం'అనే సూక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని,సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,కార్యాలయ సిబ్బంది,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని ఆ మహనీయుడికి అంజలి ఘటించారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి పూజలు

మల్దకల్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రతిరోజు దశమి కట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పల్లకి సేవ వెళుతుంది.దశమికట్ట ఆంజనేయస్వామి దేవాలయాన్ని పునర్ నిర్మించాలని భావించిన గ్రామస్తులు భక్తులు అక్షయ తృతీయ సోమవారం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చందా పుస్తకాల పూజలను నిర్వహించారు. అతి పురాతనమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం స్థానంలో మళ్లీ కొత్తగా శిలామండపం నిర్మించాలని భావించి చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకోబరావు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి







## - ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి దిశానిర్దేశం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, త్వరలో చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని ఆదేశించారు. గ్రామాల్లో సెర్ప్ సిబ్బంది, పట్టణాల్లో మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అమలు చేస్తున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమితులైన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా స్పష్టమైన జాబితా రూపొందిస్తున్నామని తెలిపారు.

# భూమి సంరక్షణే మన భవిష్యత్‌కు భరోసా

## - ఎర్త్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం
## - చీఫ్ ఫంక్షనరీ, వనిత జ్యోతి మహిళా సంఘం ఏకే ఖమర్ రహమాన్




వనపర్తి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):
గాలి కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్ల పెంపకం అత్యవసరమని భూమి సంరక్షణే మన భవిష్యత్‌కు భరోసా అని చీఫ్ ఫంక్షనరీ, వనిత జ్యోతి మహిళా సంఘం ఏకే ఖమర్ రహమాన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో వనిత జ్యోతి మహిళా సంఘం కార్యాలయంలో సోమవారం ఎర్త్ డే సందర్భంగా కమ్యూనిటీ రేడియో ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోళ్ల వెంకటేష్, ఏ. రవి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఖమర్ రహమాన్ చర్చలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై సూచనలు చేశారు. నీటి సంరక్షణపై వారు మాట్లాడుతూ, వర్షపు నీటిని నిల్వ ఉంచడం, ప్రతి చినుకును భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, చెరువుల నిర్మాణం ద్వారా నీటి వనరులను కాపాడుకోవాలని సూచించారు. నీటి వృథాను నివారించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. గాలి కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్ల పెంపకం అత్యవసరమని తెలిపారు. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని, ఇది మానవులు, జంతుజాలానికి ఎంతో ఉపయోగకరమని వివరించారు. గత ఐదు దశాబ్దాల్లో పర్యావరణం, భూసారం, వాతావరణం, నీటి వనరుల్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, ఇవి మానవులు, జీవరాశుల మనుగడకు ముప్పుగా మారుతున్నాయని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు (38–40 డిగ్రీల వరకు) కారణంగా పరిస్థితులు దిగజారుతున్నాయని తెలిపారు. చెట్ల నరికివేత వల్ల నీడ లేకపోవడం, ఆక్సిజన్ తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో కనీసం పది చెట్లు నాటాలని, సామాజిక వనాలు, అడవుల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భూమి, నీరు, అడవులను రక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని, కలుషితం కాని తాగునీరు, సాగునీరు, స్వచ్ఛమైన వాతావరణం ఉంటేనే మానవ మనుగడ సాధ్యమని వక్తలు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ప్రజలు అంకితభావంతో అమలు చేయాలని పిలుపునిచ్చారు.

### ఆడబిడ్డల ఆత్మగౌరవం “ఇందిరమ్మ ఇళ్లు”

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)
ఈరోజు కోయిలకొండ మండలంలోని చింతల్ తాండ గ్రామ పంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం మండల నాయకులు ప్రారంభించడం జరిగింది..రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని, పేదల సొంతింటి కల నెరవేర్చడంలో ప్రత్యేక దృష్టి సారించిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీన్గరి రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యా సాగర్ గౌడ్ ఎంపీడీఓ దనుంజయ గౌడ్, జమాల్ పూర్ సర్పంచ్ సంధ్య నరేష్ గౌడ్,మాజీ సర్పంచ్ రఘు నాయక్,యాదయ్య గౌడ్, హౌసింగ్ ఏ ఈ, పంచాయతి కార్యదర్శి,గ్రామస్థులు పాల్గొన్నారు..



### పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలా లేదా చర్యలు తప్పవు





**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మైనారిటీ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. సంక్షేమ వారోత్సవాలలో భాగంగా సోమవారం నారాయణపేట లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్నానాల గదులు మరుగుదొడ్లు తనకి చేశారు.జూబ్రాజజు క్రాష్ కోర్స్ విద్యార్థులతో మాట్లాడి వంటగది ప్రాంగణాన్ని పరిశీలించారు. మరుగుదొడ్లతో సహా ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ జగదీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణికి 14 వినతులు

### -ప్రజలు నిర్భయంగా సమస్యలను పరిష్కరించుకోవాలి
### -జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**
ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు దారుల నుండి 14 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని ఫిర్యాదులను స్వీకరించి చట్ట ప్రకారం త్వరగా పరిష్కరించాలని సంబందిత అధికారులకు సూచనలు చేశారు. 14 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 04,తగు న్యాయం సంబంధించినవి 08,భార్య భర్తల పంచాయతీ 02ఉన్నాయని పి ఆర్ ఓ అధికారులు తెలిపారు.అనంతరం ఎస్పీ మార్లడుతూ ప్రజలు నిర్భయంగామూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,పైరవీ లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను పొంది సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలిపారు.

### తెలంగాణ జాగృతి పార్టీలో భారీ చేరికలు

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
ఈరోజు నారాయణ పేట్ జిల్లా దామర్ గిద్ద మండలం ముస్తపేట గ్రామం లో విట్టల్ గౌడ్ ఆధ్వర్యంలో 20 మంది ముఖ్య కార్యకర్త లు కవిత అక్క ఆధ్వర్యంలో రాబోయే తెలంగాణ జాగృతి పార్టీ లో చేరడం జరిగింది, వీరందరిని నారాయణ పేట్ జిల్లా పార్టీ అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ గారు పార్టీ లోకి సాధారంగా స్వాగతం పలికారు, రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని కోరినారు అదేవిదంగా ముస్తపేట, అయ్యార్పల్లి, దేశాయ్ పల్లి గ్రామల్లో పార్టీ ని విస్తరణ చెయ్యాలి ఈ మూడు గ్రామ సమస్య ల మీద పోరాటం చెయ్యాలి ప్రజల యిబ్బందులు తీర్చుటకు కృషి చెయ్యాలి అన్నారు ఈనెల 25 న పార్టీ ఏర్పాటు సభకు గ్రామం నుండి రావాలి అని కోరారు ఈ కార్యక్రమం లో కాందే న్ పల్లి గ్రామ మాజి ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొన్నారు అదేవిదంగా హరి గౌడ్, శంకర్ గౌడ్లు హరి కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో గవి నోళ్ల జనార్దన్, దొబ్బలి రాములు, ఎరుకలి రాములు, దేశాయ్ పల్లి కేశవులు కూడా పాల్గొన్నారు



# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### -కేజీబీవీ పాఠశాల శంకస్థాపనలో ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**
విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని 5వ,వార్డు నాగనూలు గ్రామంలో కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డిమాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత,మౌలిక వసతుల గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకుని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని,ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని,మంచి విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యంఅవుతుందని,విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషిచేస్తే విజయం సాధించగలరని గురువులనుగౌరవిస్తూ,కష్టపడి చదివితే సమాజంలో మంచి స్థానం సంపాదించవచ్చని అన్నారు.కార్యక్రమంలో ఐజూా రమేష్



,మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,కౌన్సిలర్స్ వసంత సంతోష్ గౌడ్,నరసింహ రెడ్డి,అధికారులు, ప్రతినిధులు,ప్రభత్వ అధికారులు గ్రామ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ ప్రశంసలు





### - ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని సూచన

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో):**
ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన మహాత్మ జ్యోతిబా ఫూలే బి.సి సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సత్కరించారు.
జిల్లాలోని ఏడు మహాత్మ జ్యోతిబా ఫూలే బి.సి సంక్షేమ గురుకుల కళాశాలలకు చెందిన విద్యార్థులు సోమవారం కలెక్టర్‌ను ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం.పి.సి, బై.పి.సి, హెచ్.ఇ.సి విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ తర్వాత చాలా మంది ఆడపిల్లలు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని పేర్కొన్నారు. అలాకాకుండా ప్రతి విద్యార్థి డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత విద్యలను అభ్యసించాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే తప్పకుండా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ప్రోత్సహించారు.
అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాలు కప్పి, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఓ వి. శ్రీనివాస్, డీసీఓ సుగుణశ్రీ, విద్యార్థులు, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తగరం కాన్షిరామ్‌కు ఘన జన్మదిన వేడుకలు

**చిన్నంబావి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాల మాజీ అధ్యక్షుడు తగరం కాన్షిరామ్ గారి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.సమతావాది, నిస్వార్థ సేవకుడిగా పేరుగాంచిన కాన్షిరామ్ గారు ఎల్లప్పుడూ ప్రజల సమస్యలపై స్పందిస్తూ మండలంలో సేవలు అందిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ఉద్యమ వందనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, స్వేరోస్ మండల అధ్యక్షుడు కేతపగ మధు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవని వెంకటేష్ మాదిగ, బోరెల్లి స్వాములు మాదిగ, మండల కార్యదర్శి కేతపాగ శివకృష్ణ మాదిగ పాల్గొన్నారు.అలాగే బెక్కెం గ్రామ అధ్యక్షుడు డీఎన్ సహదేవ్ మాదిగ, వెల్టూర్ గ్రామ అధ్యక్షుడు బండారి వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తగరం శ్రీనివాసులు మాదిగ, చంద్రయ్య మాదిగ, చక్రవర్తి మాదిగ, రవి హాజరయ్యారు.



## రైతు భరోసా రెండో విడత నిధుల విడుదల

### - మహబూబ్‌నగర్ జిల్లాలో వేలాది రైతుల ఖాతాల్లో జమ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేశారు. మొదటి విడతలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 2,15,167 మంది రైతులకు ఎకరానికి రూ.6,000 చొప్పున మొత్తం రూ.104.41 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఇదే కార్యక్రమంలో రెండో విడతగా కూడా ఎకరా చొప్పున రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ రైతు సభను రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,600 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. జిల్లాలోని 48 రైతు వేదికల్లో ఈ లైవ్ స్ట్రీమింగ్ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి బి. గోపినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, నస్రుల్లాబాద్ గ్రామ సర్పంచ్ నిర్మల బాలస్వామి, పోలేమోని సత్యనారాయణ, శ్రీను యాదవ్, ఎం.డి ఖదీర్, గాలన్న తదితరులు వీక్షించారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి మరో అడుగు



### - రెండో నెల రూ.లక్ష చెక్కు అందజేసిన విప్ యెన్నం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): జర్నలిస్టుల సంక్షేమానికి విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరో ముందడుగు వేశారు. ఇచ్చిన మాట ప్రకారం రెండో నెలకు రూ.లక్ష చెక్కును పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. సంక్షేమ నిధిని బలోపేతం చేసి ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

### -ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)
తిమాజీపేట మండల పరిధిలోని మరికల్‌గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని ప్రతి అర్హులైన కుటుంబానికి సొంత ఇంటిని కల్పించడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య,హర్షవర్ధన్,బహుదూర్ శ్రీనివాస్,లక్ష్మి నారాయణ,చిల్కా భాస్కర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవ్, గోపాల్ నాయక్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియ వేగవంతం చేయాలి

### - సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు అధికారుల సమన్వయం అవసరం : కలెక్టర్ ఖుష్బూ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలో జనగణన (సెన్సస్) ప్రక్రియను వేగవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ ఈ సూచనలు చేశారు. ఈ నెల 26వ తేదీ నుండి సెన్సస్ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వినియోగించుకునే అవకాశం కల్పించబడిందని ఆమె తెలిపారు. మొదటి దశలో భాగంగా అధికారులు సెన్సస్ పోర్టల్‌లో వారికి-వారు లాగిన్ అయ్యి, తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకుని జనాభా గణనలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు



## ప్రభుత్వ పాఠశాలలో చదువు విద్యార్థుల నూతన క్రీడా వస్తువుల దుర్వినియోగంపై ప్రజావాణిలో ఫిర్యాదు

**కొల్లాపూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం జటప్రోల్ గ్రామవాసి గోపాసి కేశవులు తండ్రి కృష్ణయ్య వృత్తి జర్నలిజం.విజన్ ఆంధ్ర పత్రిక కొల్లాపూర్ కాంసెన్సీ ఆర్ సి రిపోర్టర్ గా విధులు కొనసాగిస్తూ ప్రజాసేవ గ్రామ సామాజిక సేవకుడిగా బాధ్యతలు, అనంతరం పలు సమస్యల పైన సోమవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ భవనంలో ప్రజావాణిలో విద్యా సంస్థల పైన ఫిర్యాది చేశారు. ఒకపక్క జర్నలిజం వృత్తి చేసుకుంటూ మరోపక్క ప్రజాసేవ దృఢ సంకల్పంతో గ్రామాలలో ప్రజల కష్టాలను ప్రభుత్వాలకు చేరవేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భారత దేశ పౌరుడిగా తన వంతు బాధ్యత నిర్వహిస్తున్న ఉన్న సామాజిక గ్రామ యువకుడు జర్నలిస్టు గోపాసి కేశవులు. సొసైటీలో పాఠాలు చెప్పే బడిపంతులే రియల్ ఎస్టేట్ దందాలు చేసి బిజినెస్ గా తన స్వార్థం కొరకు ఉపాధ్యా వృత్తికి ద్రోహం చేస్తున్న ఉపాధ్యాయులు ఉన్నారు. ఒకపక్క రియల్ ఎస్టేట్ ప్లాట్ల బిజినెస్ లు చేస్తూ మరోపక్క పాఠశాలలో నెలకు జీతాలు లక్షలు లక్షలు తీసుకుంటున్నా ఉపాధ్యాయులను చూస్తున్నాము.సమాజంలో యువత ప్రతి ఒక్కరు ఇలాంటి వారి పైన గ్రామాలలో నిఘ పెట్టి నేటి బాలలే రేపటి పౌరులు అన్న మాటకు ప్రాణం పోయాలి అని వివరించారు, ఉపాధ్యాయులకు లక్షలు లక్షలు జీతా లు వచ్చేది మన గ్రామంలో మనము ఇంటి పన్ను నల్ల పన్ను ఇలా టాక్సీల రూపంలో గవర్నమెంట్ కు చెల్లిస్తున్నాం.

అలాంటప్పుడు వాళ్లు నెలకు తీసుకుంటున్న జీతాలలో మన రక్తపు చెమట చుక్కలతో చిందించిన డబ్బులు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు మన పిల్లలకు పాఠాలు చెప్పాలి, అలా చేయకుండా బిజినెస్ వ్యాపారాలకు అలవాటు పడుతున్న ఉపాధ్యాయులు.అలాంటివారికి ప్రతి గ్రామంలో యువకులు ప్రశ్నించాలి,

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో నేటి వరకు క్రీడా నిధుల కింద విద్యార్థులకు నూతన ఆట వస్తువులను కొనుగోలు చేయని ప్రభుత్వ పాఠశాలలపై చర్యలు తీసుకొనడం కోసం ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి పాఠశాలకు సంవత్సరానికి 25000వేల రూపాయల చొప్పున క్రీడానిధులను ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వం పాఠశాలలకు మంజూరు చేస్తున్నారు. ఆ డబ్బులతో పాఠశాల పిఈటిలు హెడ్మాస్టర్లు 22 రకాల ఆటల వస్తువులను కొనుగోలు చేసి ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందుబాటులో పెట్టాలి, కానీ కొందరు పీఈటీలు హెడ్మాస్టర్లు ఆ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. పాత వస్తువులకే నకిలీ బిల్లులను సృష్టిస్తూ జిల్లా స్థాయి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అలాగే నేటి వరకు కొనుగోలు చేయని విద్యార్థుల ఆట వస్తువుల పై సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి తనిఖీలపై ఫిర్యాదు అందజేశారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్,




మెప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, ఆర్డీవో రామచందర్,ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

## మహిళా సంఘాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బి.సంశన్నయ్య సాగర్

**నర్వ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి**

మహిళా సంఘాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ష్ట్ర మహిళా సంఘాలకు అప్ప చెప్పడం జరిగిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బీసం చెన్నై సాగర్ అన్నారు, సోమవారం నర్వ మండల పిఏసిఏస్ లో మొక్కజొన్న, వారి దాన్నే కొనుగోలు కేంద్రాలను, ఇదేవిధంగా మండలంలోని లోని పాతర చెడు ఉండే కోడ్, లంకల తదితర గ్రామాలలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆయన పాల్గొని మాట్లాడారు, మనం మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసారంగా ఈ వరి దాని కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలి తెలిపారు, వరిదాన కేంద్రాల వద్ద అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు, ఈ ప్రభుత్వమే ఏర్పాటు చేసిన వారిదే నా కేంద్రాల్లో రైతులు తమ వరి ధాన్యాల విక్రయించుకుంటే కనీసం మద్దతు

ధరతో పాటు బోనస్ కూడా వస్తుందని తెలిపారు, దళారుల చెంతకు వెళ్లి దళారుల కు ధాన్యాన్ని విక్రయిస్తే ఇబ్బందులు గురవుతారని తెలిపారు, వరి ధాన్యానికి కింటాకు మొదటి రకం 2389, రెండవ రకం 2369 వరకు, ప్రభుత్వ మద్దతు ద్వారా చెల్లిస్తుందన్నారు, రైతులు తమ ధాన్యాన్ని 17 శాతానికి మ్యాచులు రూపాయల కలవాలా తదితర గ్రామాలలో పని చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారిని అఖిలారెడ్డి, ఏ ఈ ఓ లు శ్వేత, ఆసియా బేగం, సర్పంచ్లు హనుమంత్ రెడ్డి, లింగమ్మ, ఉప సర్పంచ్లు సింగరేణి మాజీ డైరెక్టర్ పల్లె శేఖర్, తదితరులు పాల్గొన్నారు



## అన్యువల్ డే ప్రోగ్రాం చిన్నారులు

కొల్లాపూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ పట్టణంలో పరిధిలో ఉన్న సత్యసాయి విద్యా విహార్ స్కూల్లో ఈరోజు అన్యువల్ డే ప్రోగ్రాములు చేసినారు ప్రోగ్రాంలో చిన్నారులు విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నృత్యాలు జరిగినాయి ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యా విహార్ చైర్మన్ గోపాలరావు మరియు ప్రిన్సిపాల్ భగవాన్ గౌడుమరియు రామ్మూర్తి సార్ టీచర్లు మరియు స్టాఫ్ విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శంకర్ నాయక్



గండిడ్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి: రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా శంకర్ నాయక్‌ను చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఇంచార్జ్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు చిట్యాల యాదగిరి, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతి



**నాగర్ కర్నూల్: ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం శ్రీ మహాత్మ బసవేశ్వర 893వ,జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తో కలిసి పూలమాల వేసిన నివాళి అర్పించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ 12వ,శతాబ్దంలో జన్మించిన ఆయనని బసవన్న బసవుడు విశ్వగురు అని పిలుస్తారని అన్నారు. సమాజంలో కుల వ్యవస్థను,వర్ణబేదాలను,లింగ వివక్షను,సామూలంగా వ్యతిరేకించి అభ్యుదయ వాది లింగాయత్ ధర్మం స్థాపించి 12వ,శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించాడని అన్నారు.ఐదురూపాయల నాణ్యంపై బసవేశ్వరుని చిత్రీకరించిన మహానుభావుడు బసవేశ్వరుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,డిసిసి కార్యదర్శి శ్రీనివాసులు,సర్పంచ్లు,కౌన్సిలర్స్,జెమిని సురేష్, గిరిజ శంకర్,రాజేష్,మమ్మాయిపల్లి రాజు,రవిశంకర్,వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

## జంగం రెడ్డిపల్లిలో అగ్ని ప్రమాదం

### -- బిజెపి నాయకుడికి నష్టం

గండేడ్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): జంగం రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి పొలం వద్ద ఉన్న పశువుల పాకలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పాక పూర్తిగా దగ్ధమవడంతో పాటు అక్కడ పార్క్ చేసిన టూ వీలర్ బైక్ కూడా అగ్నికి ఆహుతైంది.

స్థానికుల సహకారంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే భారీ నష్టం సంభవించింది. ఈ ఘటనతో నరహరి రెడ్డి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది



# పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం కావాలి

**గద్వాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటివరకు 73.52 శాతం పూర్తయిందని,పట్టణ ప్రాంతాల్లో ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సోమవారం హైదరాబాదు నుంచి ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలోనూ ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు,ఏఈఆర్వోలు మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్లకు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు.బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారం తీసుకోవాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో స్వయంగా మ్యాపింగ్ చేయించేందుకు ముందుకు వస్తే,మిగిలిన వారి మ్యాపింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని తెలిపారు.గద్వాల ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్



నుంచి అదనపు కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు,ఎన్నికల విభాగం అధికారులు మంజుల,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలలో ఉత్సాహంగా పోషణ పక్వాడ కార్యక్రమం

చిన్నంబావి ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి)

రాబోయే తరం ఆరోగ్యవంతంగా ఉండాలంటే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం అత్యంత అవసరమని ప్రధాన ఉపాధ్యాయురాలు అలివేలు అన్నారు. చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్లు బి. గోవిందమ్మ, ఎల్. అరుణ, కే. గోవిందమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, చిన్నారుల సంపూర్ణ అభివృద్ధికి పోషకాహారం, ఆటలు, పాటలు, ప్రేమతో కూడిన విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల మేధస్సు, జ్ఞాపకశక్తి, చదవడం, రాయడం సామర్థ్యాలు పెంపొందించేందుకు విద్యతో పాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే చిరుధాన్యాలు,




ఆకుకూరలతో కూడిన పోషకాహారం అందిస్తున్నామని చెప్పారు.ఏప్రిల్ 9 నుంచి 23 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా బాలింతలు, చిన్నారులకు హెల్త్ చెకప్‌లు కూడా చేపడుతున్నామని వెల్లడించారు. రక్తహీనత నివారణకు రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, ఉలువలు, పప్పులు వంటి ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు.అలాగే చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతల బరువులు, ఎత్తులు కొలిచి వారి ఆరోగ్య స్థితిని అంగన్‌వాడీ టీచర్లు పరిశీలించారు. పోషకాహారం ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శివలీల, షబానా, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు మరియు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వర 893వ జయంతి ఘనంగా నిర్వహణ

గండీడ్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి): గండీడ్ మండలంలోని వెన్నచెడ్, కొమిరెడ్డిపల్లి గ్రామాలతో పాటు గండీడ్ ఎమ్మార్వో కార్యాలయంలో మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలను వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జి. రవీందర్, తహసిల్దార్ మల్లికార్జునరావు, వెన్నచెడ్ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దానికి చెందిన గొప్ప సామాజిక సంస్కర్త అని, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని తెలిపారు.బసవేశ్వరుడు ఏర్పాటు చేసిన "అనుభవ మండపం" ప్రజల సమస్యలను వినేందుకు ఒక గొప్ప వేదికగా నిలిచిందని, నేటి పార్లమెంట్, అసెంబ్లీ వ్యవస్థలకు అది ఆదర్శమని పేర్కొన్నారు. "కాయమే కైలాసం" అనే సూత్రంతో శ్రమకు గౌరవం ఇచ్చి, శ్రమ దోపిడీని అడ్డుకున్న మహానుభావుడిగా ఆయనను కొనియాడారు. సమాజంలో కులమత భేదాలు



లేకుండా అందరూ సమానంగా జీవించాలనే సందేశాన్ని ఆయన ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రవికాంత్ రెడ్డి, సర్పంచ్ జంగం వీరన్న, మాజీ సర్పంచ్ అనంత లక్ష్మారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, శివమలప్ప, రాములు గౌడ్, నరేందర్ రెడ్డి, చిన్నయ్య, నారాయణరెడ్డి, సుభాష్, కేశవులు, కొటాల మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, పులేందర్ రెడ్డి, మల్కయ్య, వెంకట్ రాములు, దశరథ్, నాగేంద్ర కుమార్, భద్రేశ్వర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.
గ్రామ వీరశైవ లింగాయత్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై బసవేశ్వరునికి ఘనంగా నివాళులర్పించారు.

## విద్యాభివృద్ధికి విశేష సేవలు అందించిన బసవపూర్ణయ్యకు నివాళులు



**వడ్డేపల్లి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):**
శాంతినగర్‌కు చెందిన శ్రీతలశిల బసవపూర్ణయ్య ఆదివారం ఉదయం కన్నుమూశారు.ఆయన మరణం స్థానిక ప్రజల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది.బసవపూర్ణయ్య విశాల హృదయంతో పేద ప్రజల పిల్లల ఉన్నత విద్య కోసం కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనకు విరాళంగా ఇచ్చి తన ఉదాత్తతను చాటుకున్నారు.ఆయన సేవలను స్మరిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాంతినగర్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ ఓబులేష్ బసవపూర్ణయ్య సేవలను కొనియాడారు.ఉపాధ్యాయులు,నాన్-టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బసవపూర్ణయ్య ఉన్నత విద్యపై ఉన్న పట్టుదల,కృషిని స్మరించుకుంటూ కళాశాలలో మౌనం పాటించారు.ఆయన ఆశయాలను సాధించాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు

## కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఎంపీడీఓ తనిఖీ

చిన్నంబావి, ఏప్రిల్ 20: మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్‌ను చిన్నంబావి ఎంపీడీఓ రామస్వామి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా హాస్టల్ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, విద్యార్థుల అల్పాహారాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు.తరువాత హాస్టల్ రికార్డులను పరిశీలించిన ఎంపీడీఓ, విద్యార్థుల గదులు, వంటశాల, స్టోర్‌రూమ్, బాత్రూములు, మరుగుదొడ్లను తనిఖీ చేసి నిర్వహణపై హర్షం వ్యక్తం చేశారు. హాస్టల్ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి పనితీరును అభినందించారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, స్థానికులు, విద్యార్థులు, వర్కర్లు నరేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## జీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ, రఘునాథ్ రెడ్డి

**చిన్నంబావి,ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను డిపిఓ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో రామస్వామి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినుల హాజరు, బోధన విధానం, హాస్టల్ సదుపాయాలు, భోజన నాణ్యతపై పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అధికారులు, బోధనలో నాణ్యత పెంపుపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత పాటించడంతో పాటు,విద్యార్థినులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.
రికార్డులను తనిఖీ చేసిన వారు, మెనూ ప్రకారం భోజనం అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాల నిర్వహణ ఉండాలని కేజీబీవీ సిబ్బందికి సూచించారు.
48

